తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
21 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 323
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## రుణమాఫీ చేసితీరుతాం

- వచ్చే వరిపంటకు 500 బోనస్‌తో కొనుగోలుచేస్తాం
- మెదక్ ప్రచారంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

**తరంగాలు-మెదక్,**

ఏడుపాయల దుర్గమ్మ, మెదక్ చర్చి సాక్షిగా చెబుతున్నా.. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు నామేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'రాష్ట్రంలో రూ.22,500 కోట్లతో 4.5లక్షల ఇళ్లు నిర్మించాలని ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ప్రారంభించాం. పేదోడికి సొంత ఇల్లు ఉంటే గౌరవంగా జీవిస్తారు. కాంగ్రెస్‌ను ఓడించి.. ఇచ్చే ఇళ్లను రద్దు చేయాలని ఢిల్లీలో ఉండే మోడీ, గజ్వేల్‌లో ఉండే కేసీఆర్ కుట్రలు చేస్తున్నారు. పేదవాడి కళ్లలో ఆనందం చూసి ఓర్వలేకపోతున్నారు. వచ్చే వరి పంటను రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసే బాధ్యత నాది. పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోడీ మోసం చేశారు. మీ బ్యాంకు ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామన్నారు.. ఒక్క రూపాయి అయినా వేశారా? ఢిల్లీలో రైతులను చంపిన

-మిగతా 2 లో

## అబివృద్ధి పై మా ప్రభుత్వం కట్టుబడి ఉంది



- ట్యాక్స్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చిన కాంగ్రెస్
- అవినీతిపైనే కాంగ్రెస్ దృష్టి సారిస్తోంది
- కాంగ్రెస్ పార్టీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ అధ్వాన్నం
- 2014లో మెట్రో నెట్‌వర్క్ 17 కిలోమీటర్లు మాత్రమే
- చిక్కబల్లాపూర్ ప్రచారంలో ప్రధాని మోడీ

**తరంగాలు-బెంగళూరు,**

ట్యాక్స్ సిటీని కాంగ్రెస్ ట్యాంకర్ సిటీగా మార్చిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. వ్యవసాయం నుంచి పట్టణ మౌలిక సదుపాయాల వరకు బడ్జెట్‌లో కోత పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ దృష్టి కేవలం అవినీతిపైనే ఉందన్న మోదీ, బెంగళూరు సమస్యలపై కాదన్నారు. అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నాటకలోని చిక్కబల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, భారత్ కూటమి పాలనలో కర్ణాటకలో బాంబులు పేలుతున్నాయన్నారు. భజన, కీర్తనలు చేస్తున్న వారిపై దాడులు జరుగుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న ప్రధాని.. మోదీ లక్ష్యం దేశాభివృద్ధే అన్ని స్పష్టం చేశారు. కాంగ్రెస్ దాడులు చేస్తున్నారు, అభివృద్ధి పనుల్లో బీజేపీ బిజీగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని,

-మిగతా 2 లో



## ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి

- ఓటరు అవగాహన కార్యక్రమంలో సిఇవో వికాస్ రాజ్

**తరంగాలు-హైదరాబాద్**

ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో కలిసి ఎంజి బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. .

-మిగతా 2 లో



## జన్మలో రాహుల్ ప్రధాని కాలేడు

- బిఆర్ఎస్‌కు ఓటేసినా లాభం లేదు
- రైతురుణ మాఫీపై రేవంత్ అబద్దాలు
- బిజెపి నేత ఈటెల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు

**తరంగాలు-కామారెడ్డి,**

ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని బీజేపీ నేత ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఈటెల మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు తోడు దొంగల పార్టీలని విమర్శించారు. కేసీఆర్ అహంకారంతో సహచర మంత్రులను, నాయకులను, ప్రజలని మర్చిపోయారని.. ఫలితంగా చిత్తుగా ఓడిపోయారని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే నష్టమే తప్ప, లాభం లేదని.. రాష్ట్రానికి ఒరిగేదేమి లేదన్నారు. హామీల అమలులో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని దుయ్యబట్టారు. రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని

-మిగతా 2 లో

## అవినీతి పాఠశాలలను మూసేస్తాం



- అవినీతి పాఠశాలను ప్రధాని మోదీ నడుపుతున్నారు
- ప్రధాని నరేంద్ర మోదీ పై రాహుల్ గాంధీ విమర్శలు

**తరంగాలు-న్యూఢిల్లీ:,**

ప్రధాని నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీమరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని దేశంలో అవినీతి పాఠశాలను నడుపుతున్నారని అన్నారు. భాజపా నేతలకు అవినీతి పాఠాలను ఆయన చక్కగా బోధిస్తున్నారని 'ఎక్స్' (ట్విటర్) వేదిక వ్యాఖ్యానించారు.దేశంలో అవినీతి పాఠశాలను ప్రధాని మోదీ నడుపుతున్నారు. ఈ స్కూల్‌లో 'డొనేషన్ బిజినెస్' అనే కోర్స్‌లోని ప్రతీ అధ్యాయాన్ని స్వయంగా ఆయనే బోధిస్తున్నారు. దానాన్ని కూడా వ్యాపారంగా ఎలా మార్చాలో మోదీ వివరిస్తారు. సోదాలు నిర్వహించి విరాళాలు ఎలా సేకరించాలి?విరాళాలు తీసుకున్న అనంతరం

-మిగతా 2 లో



## ఏప్రిల్ 22న ఇంటర్ ఫలితాలు!!

**తరంగాలు-హైదరాబాద్,**


ఏపీ, తెలంగాణల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు ఒకట్రెండు రోజుల తేడాతో జరిగాయి. ఏపీలో ఫలితాలు వెలువడి పదిరోజులు కావస్తున్నా.. తెలంగాణలో మాత్రం ఇంటర్ ఫలితాలు ఇంకా వెల్లడి కాలేదు. ఫలితాలను విడుదల చేసేందుకు ఎన్నికల కోడ్ అడ్డం వస్తుందని భావించిన విద్యాశాఖ అధికారులు.. ఈసీ అనుమతితోనే ఫలితాలను ప్రకటించనున్నారు. ఇంటర్ జవాబు పత్రాల

-మిగతా 2 లో

## గురుకులాల్లో కలుషిత ఆహారం

- ప్రభుత్వ నిర్లక్ష్యం అటూ హరీష్ విమర్శలు

**తరంగాలు-హైదరాబాద్**



నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలం కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 11 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొన్న భువనగిరి గురుకుల హాస్టల్లో కలుషిత ఆహారం తిని చనిపోయిన ప్రశాంత్ ఉదంతాన్ని

-మిగతా 2 లో

## కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన సీపీఐ, సీపీఎం

**తరంగాలు-హైదరాబాద్**



తెలంగాణలో ఎన్నికల పొత్తుపై కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలించాయి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి నడిచేందుకు కామ్రేడ్స్ సిద్ధమయ్యారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన సీపీఐ, సీపీఎం మద్దతు కోరారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. దీంతో తెలంగాణలో బీజేపీని ఎదుర్కొనేందుకు తాము కాంగ్రెస్‌ట మద్దతు ఇస్తున్నామని లెఫ్ట్ పార్టీలు ప్రకటించాయి. పార్లమెంటు ఎన్నికల్లో మద్దతు కోరుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుక్రవారం సీపీఎం నేతలతో సమావేశమయ్యారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో భేటీ అయ్యారు. ఇక శనివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ ముఖ్య నేతలతోనూ చర్చలు

-మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి

(మొదటి తరువాయి)

ఎండ కారణంగా ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటేసి.. పాలకులను ఎంచుకోవాలని సూచించారు. ఓటరు ఆన్‌లైన్ ద్వారా తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల ద్వారా ఏదో ఒకటి చూపించైన ఓటు హక్కు వినియోగించుకోవచ్చని వికాస్ రాజ్ తెలపారు. ఓటుపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతీ ఒక్కరూ పోలింగ్ లో పాల్గొనాలని.. యువత ముందుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు సజ్జనార్. ఎంజీబీఎస్ లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. నగరంలోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఓటర్లకు అవగాహన పెంచేలా ఎన్నికల సంఘం ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసింది. ఫొటో ఎగ్జిబిషన్‌ను తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ శనివారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ ఫొటో ఎగ్జిబిషన్ కొనసాగనున్నది. ఈ



సందర్భంగా సీఈఓ వికాస్ రాజ్ మాట్లాడుతూ... ఓటర్లు ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ సెంటర్ చెక్ చేసుకున్న తర్వాత ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల ద్వారా ఏదో ఒకటి ఎన్నికల నిర్వాహకులకు చూయించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని సూచించారు. ఓటు హక్కు మన బాధ్యత అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మనల్ని ఎవరు పాలించాలో మనమే ఎన్నుకోవాలని అన్నారు. మీ ప్రాంతాన్ని ఎవరు అద్భుతంగా అభివృద్ధి చేస్తారో వారికి ఓటు వేయాలని.. తప్పకుండా ఓటు మాత్రం వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు రద్దీ ఉన్న ప్రదేశాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని సీఈఓ వికాస్‌రాజ్ తెలిపారు. ప్రజలకు ఓటర్ అవగాహన పెంచేందుకు సీఈఓ వికాస్ రాజ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఎంజీబీఎస్‌లో ఈ ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రోజు ఎంజీబీఎస్ బస్టాండ్ నుంచి లక్ష మంది ప్రయాణికులు ప్రయాణిస్తారని వివరించారు. ఓటింగ్ శాతం పెరిగేలా అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. యువత ముందుకు రావాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎండీ సజ్జనార్ పిలుపునిచ్చారు.

# జన్మలో రాహుల్ ప్రధాని కాలేడు

(మొదటి తరువాయి)

చెప్పిన రేవంత్ రెడ్డి రైతులను పూర్తిగా మోసం చేశారన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేసే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి లేదని.. అతనితో కాదన్నారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తా అని చెప్పిన హామీ సైతం లేదన్నారు. 17 సీట్లు గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని అంటున్న రేవంత్ రెడ్డికి చెప్తున్నా... జీవితంలో ప్రధానిగా రాహుల్ అవ్వడం పగటి కలనే అంటూ ఎద్దేవా చేశారు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలను, ఇతర పార్టీ నాయకులను చేర్చుకోవాలని చూస్తున్నారు తప్ప.. ప్రజల సంక్షేమం కోసం పనిచెయ్యట్లేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలు రాష్ట్రంలో అమలు కాకుండా అడ్డుపడ్డది కేసీఆర్ అని అన్నారు. 500 ఏళ్లుగా దేశ ప్రజలు ఎదురు చుసిన అయోధ్యలోని రామలయాన్ని కేవలం రెండేళ్లలోనే నిర్మించిన ఘనత ప్రధాని మోదీకి దక్కిందన్నారు. ప్రపంచ దేశాలలో భారత దేశ కీర్తి ప్రతిష్టలను పెంచిన వ్యక్తి నరేంద్ర మోదీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే స్కామ్‌లు... బీజేపీ అంటే అభివృద్ధికి బాటలు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో గెలుస్తుందని.. బీబీ పాటిల్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాకాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్ చేసిన తప్పులే రేవంత్‌రెడ్డి చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్‌లానే ఇతర పార్టీ నాయకులను కొనాలని చూస్తున్నారని చెప్పారు. కేసీఆర్‌కి పట్టిన గతే రేవంత్‌కి పడుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఓటేస్తే వృధా అవుతుందన్నారు. రాహుల్ గాంధీ జన్మలో ప్రధాని కాలేరని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో 17 సీట్లు గెలిపిస్తేనే హామీలు అమలు చేస్తామని సీఎం రేవంత్ చెప్పడం ప్రజలను మరోసారి మోసం చేయడమేనని విమర్శించారు.

# గురుకులాల్లో కలుషిత ఆహారం

(మొదటి తరువాయి)

మరవక ముందే మరో ఫుడ్ పాయిజన్ ఉదంతం వెలుగులోకి రావడం దారుణమన్నారు. నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం 11 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ గురుకులాల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరికి ఈ ఉదంతాలు అద్దం పడుతున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే బాధిత విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఏప్రిల్ 22న ఇంటర్ ఫలితాలు

(మొదటి తరువాయి)

మూల్యాంకనం ప్రక్రియ ఇప్పటికే పూర్తవ్వగా.. టెక్నికల్ గా ఇంకేవైనా లొసుగులున్నాయా అని పరిశీలిస్తున్నారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలతో పాటు.. ఇంటర్ ఒకేషనల్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను కూడా త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 9 లక్షల 22 వేల 520 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవ్వగా.. 4 లక్షల 78 వేల 527 మంది విద్యార్థులు ఫస్టియర్ పరీక్షలు రాశారు. మరో 4 లక్షల మందికిపైగా విద్యార్థులు సెకండియర్ పరీక్షలు రాశారు. ఏప్రిల్ 22వ తేదీన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

**- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా...**

తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి: అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఆర్ డి ఓ ఆఫీస్ లో గల ఈవీఎం గోదామును పరిశీలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉన్న 5 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 316 బ్యాలెట్ యూనిట్లు, 316 కంట్రోల్ యూనిట్లు, 354 వివిప్యాట్లు రామచంద్ర డిగ్రీ



కాలేజ్ స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు. భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 225 బ్యాలెట్ యూనిట్లు, 225 కంట్రోల్ యూనిట్లు, 252 వివిప్యాట్లు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో, అశ్వరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 230 బ్యాలెట్ యూనిట్లు, 230 కంట్రోల్ యూనిట్లు, 257 వివిప్యాట్లు అశ్వరావుపేటలోని అగ్రికల్చరల్ యూనివర్సిటీ కాలేజీలో భద్ర పర్చడం జరుగుతుందని, ఇల్లందు అసెంబ్లీ సెగ్మెంట్కు కేటాయించిన 302 బ్యాలెట్ యూనిట్లు,302 కంట్రోల్ యూనిట్లు,338 వివి ప్యాడ్లు, ఇల్లందు సింగరేణి బాలికల పాఠశాలలో భద్రపరిచినట్లు, పినపాక అసెంబ్లీ సెగ్మెంటు కేటాయించిన 312 బ్యాలెట్ యూనిట్లు,312 కంట్రోల్ యూనిట్లు,350 వివి ప్యాట్లు మణుగూరుజిల్లా పరిషత్ హైస్కూల్లో భద్రపరిచినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం తాసిల్దార్ దార ప్రసాద్ కొత్తగూడెం ఎంఆర్ఓ పుల్లయ్య, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ అగర్వాల్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు

తరంగాలు/తొర్రురు:పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో రాయపర్తి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన 150 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజినామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్



రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, ప్రబకార్, మండల ముఖ్యనాయకులు, మాజీ సర్పంచ్ లు, యూత్ నాయకులు, సోషల్ మీడియా మిత్రులు, ముఖ్య నాయకులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై మా ప్రభుత్వం కట్టుబడి ఉంది



(మొదటి తరువాయి)

భారతీయ బ్యాంకులు సంక్షోభంలో ఉన్నాయని, మోసాలు విదేశీ పెట్టుబడిదారులను ఇబ్బందులకు గురిచేశాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కానీ నేటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు భారత్‌తో అనుసంధానం కావాలని, భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటున్నాయన్నారు. భారతదేశం రికార్డు స్థాయిలో ఎగుమతులు చేస్తోంది. గతంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేది, కానీ ఇప్పుడు భారతదేశం మొదటి ఐదు ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందన్నారు. 2014కు ముందు చాలా పరోక్ష పన్నులు ఉండేవని ప్రధాని మోదీ అన్నారు. అయితే జీఎస్టీ అమల్లోకి వచ్చాక పరోక్ష పన్నులు తగ్గాయి. ఇది వేల రూపాయలు ఆదా చేయడంలో సహాయపడింది. గతంలో దాదాపు రూ.400 ఉండే ఎల్ఈడీ బల్బు ఇప్పుడు రూ.40 మాత్రమే పలుకుతుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు శరవేగంగా సాగుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. 2014లో మెట్రో నెట్‌వర్క్ 17 కిలోమీటర్లు మాత్రమే ఉండగా ఇప్పుడు అది 70 కిలోమీటర్లకు పైగా పెరిగింది. 2014, 2019లో రికార్డు ఓట్లతో విజయం సాధించామని, దాని ఫలితమే బలమైన ప్రభుత్వమని అన్నారు. ఇప్పుడు 2024లో బలమైన ప్రభుత్వం ఏర్పడితే దేశ ప్రగతికి కీలక నిర్ణయాలు తీసుకోవచ్చని మోదీ అన్నారు.

# రుణమాఫీ చేసితీరుతాం

(మొదటి తరువాయి)

బీజేపీని బంద పెట్టాలి. మోడీ, కేసీఆర్ ఏనాడూ మెదక్ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. ఈ ప్రాంతానికి కేంద్రం ఏదైనా పరిశ్రమ ఇచ్చిందా? మల్లన్నసాగర్‌లో వేల ఎకరాలు గుంజుకున్నది ఎవరో మనకు తెలియదా? ఆనాడు కలెక్టర్‌గా ఉండి పేదల భూములు గుంజుకున్న వ్యక్తే.. నేడు బీఆర్ఎస్ అభ్యర్థి. కాంగ్రెస్‌పై చెయ్యి వేస్తే మాడి మసైపోతారు. నేను జైపాల్‌రెడ్డి, జానారెడ్డిని కాదు.. జాగ్రత్తగా ఉండాలి. పదేళ్ల ఇక్కడే ఉంటాం.. ఎవరు వస్తారో రండి. కాంగ్రెస్ కష్టాల్లో ఉన్నప్పుడు మెదక్ ప్రజలు ఇందిరమ్మను గెలిపించారు. ఇందిరాగాంధీ.. హైదరాబాద్‌కు అనేక పరిశ్రమలు కేటాయించారు. బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఇక్రిశాట్‌ను ఇచ్చారు. పేద ముదిరాజ్ బిడ్డకు ఎంపీ టికెట్ ఇచ్చాం.. గెలిపించే బాధ్యత మీదే' అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# అవినీతి పాఠశాలలను మూసేస్తాం

(మొదటి తరువాయి)

ఒప్పందాల పంపిణీ ఎలా చేయాలలనే అంశాలను వివరిస్తారు' అని రాహుల్ ఆరోపించారు. అయితే, కాషాయ పార్టీలోని ప్రతి నేతకూ ఈ కోర్సును తప్పనిసరి చేసిందన్నారు. అవినీతిపరుల నేర మరకలను వాషింగ్ మెషీన్‌లా కడిగేస్తోందంటూ భాజపాను ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. ఏజెన్సీలను రికవరీ ఏజెంట్లుగా మార్చి 'బెయిల్', 'జైలు' అనే గేమ్‌ను ఎలా ఆడాలో వివరించగలదన్నారు. అవినీతికి భాజపా నిలయంగా మారిందని విమర్శించారు. ఒక వేళ సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే మోదీ నడుపుతున్న అవినీతి పాఠశాలతో పాటు ఈ కోర్సును పూర్తిగా మూసివేస్తుందని అన్నారు.

# కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన సీపీఐ, సీపీఎం

(మొదటి తరువాయి)

జరిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కలిసి పనిచేయాలని మూడు పార్టీల నేతలు నిర్ణయించారు. బీజేపీని తెలంగాణలోకి రాకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తామని సిపిఐ వెల్లడించింది. ఆ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



సాంబశివరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మీడియా సమావేశంలో తెలిపారు.సార్వత్రిక ఎన్నికలు దేశ భవిష్యత్తును, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని, నిర్ణయించే ఎన్నికలని ఇరు పార్టీల నేతలు తెలిపారు. మతోన్మాదంతో నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ భారత రాజ్యాంగానికి పెను సవాలు విసురుతున్నారని ఆరోపించారు. ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు లౌకికవాద పార్టీలతో కలిసి ఇండియా కూటమి ఏర్పడినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సహచరుల సూచనల మేరకే మద్దతు కోరినట్లు డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సహకారం, మద్దతు అందించాల్సిందిగా అభ్యర్థించానన్నారు.తెలంగాణలో లౌకికవాదాన్ని కాపాడే క్రమంలోనూ, పేద ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి, రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీని అడ్డుకునేందుకు కలిసి ప్రయాణించాలనే నిర్ణయానికి రావడం జరిగిందన్నారు భట్టి. ఈ సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలోని 17 లోక్ సభ నియోజకవర్గాల్లోనూ కలసి ముందుకు వెళ్ళాలని మూడు పార్టీలు నిర్ణయించాయి.

తరంగాలు Tharangalu Daily News Paper

# హ్యూమన్ రైట్స్ జిల్లా పిఆర్ఓగా మహేష్



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ వరంగల్ జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పిఆర్ఓ) గా గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన అడుప మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ సయ్యద్ షబ్బీర్ అలీ మదాని ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఉస్మాన్ అలీ గురువారం మహేష్ కు నియామక ఉత్తర్వులు అందించారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**-తండ్రి కొడుకు అక్కడికక్కడే మృతి**








**తరంగాలు/ తొర్రూర్:** పల్సర్ బైక్ ను ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో పల్సర్ బైక్ పై ప్రయాణించే తండ్రి కొడుకులు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మాటేడు గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తొర్రూరు మండలం మాటేడు గ్రామ శివారులో ఖమ్మం వరంగల్ రహదారి హైవేపై కెఎ 01ఎసి 9341నెంబర్ గల శ్రీ శ్రీ ట్రావెల్స్ బస్సు పల్సర్ బైకును ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారిని చిన్న గూడూరు మండలం గుండం రాజుపల్లి గ్రామానికి చెందిన జక్కుల హరీష్ 28 సంవత్సరాలు వారి అబ్బాయి 5 సంవత్సరాల జక్కుల తేజు గా గుర్తించారు.సంఘటనపై సమాచారం అందుకున్న తొర్రూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అభ్యర్థుల ఖర్చులు విధిగా నమోదు చేయాలి.

**-వ్యయ పరిశీలకులు శంకర్ నంద మిశ్రా**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి :** శనివారం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తో వ్యయ పరిశీలకులు శంకర్ నంద మిశ్రా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ చేసిన నాటి నుండి పోలింగ్ జరిగే వరకు ప్రతి రూపాయి ఖర్చును వ్యయ పరిశీలకుల బృందాలు నమోదు చేయాలని సూచించారు. అన్ని బృందాలు సమన్వయంతో పని చేయాలన్నారు. డబ్బు మద్యం ప్రలోభాలకు లొంగకుండా ప్రజలను చైతన్యపరచాలన్నారు. బ్యాంకు ఖాతాలను, డిజిటల్ లావాదేవీలను తనిఖీ చేయాలన్నారు. ర్యాలీలు సమావేశాలు జరిగినప్పుడు ఎన్నికల సంఘం నిర్ణయించిన ధర ప్రకారము ఖర్చు నమోదు చేయాలని సూచించారు.

# సాయిమల్లు భౌతిక దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళి...



**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి** రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గారే సాయి మల్లు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సాయి మల్లు పార్థివా దేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**-ప్రజల్లో మార్పు వచ్చింది**
**-కష్ట పడి పని చేద్దాం**
**-అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం నేర్పాలి**
**-ప్రజల అజెండానే మన అజండా**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం** ఏన్కూరు లో జరిగిన ఏన్కూరు, జూలూరుపాడు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు.ఆలవికాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ను పార్లమెంట్ ఎన్నికల్లో మట్టికరిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఏన్కూరులోని కమ్మ కల్యాణ మండపంలో జరిగిన బీఆర్ ఎస్ పార్టీ ఏన్కూరు, జూలూరుపాడు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు. కాంగ్రెస్ మోసం గ్రహించిన ప్రజలు పొరపాటు చేశామని గ్రహించి, పార్లమెంట్ ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజల ఆలోచన లో మార్పు వచ్చిందని, వారితో మమేకమై బూత్ స్థాయిలో కష్ట పడి పని చేస్తే మనదే విజయమన్నారు. ఏదో చేస్తారనే ఆశతోనే గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి ఓటు వేసి, కష్టాలపాలయ్యారని చెప్పారు. అన్ని వర్గాలు, కులాల ను మోసం చేసిన కాంగ్రెస్ ను ఓడించాలన్నారు.అంబేద్కర్ జయంతి నాడు ఆయన విగ్రహానికి కనీసం పూల దండ కూడా వేయకుండా అవమానించిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడిస్తేనే కనువిప్పు కలుగుతుందని తెలిపారు. మారిన పరిస్థితుల నేపధ్యంలో ప్రజలు బీఆర్ ఎస్ వైపే ఉన్నారని, తనను గెలిపిస్తే ఐదేళ్లు అండగా ఉండి, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. ఎంపీ గా జిల్లాకు ఎంతో అభివృద్ధి చేశానని, రూ.8వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. కేంద్రం మెడలు వంచి రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకొనేలా చేసిన ఘనత బీఆర్ ఎస్ పార్టీ ఎంపీలదన్నారు. బీఆర్ ఎస్ ఎంపీలు గెలిస్తేనే తెలంగాణా ప్రయోజనాలు నెరవేరుతాయని అన్నారు.పార్లమెంట్ కు అత్యధిక శాతం. రోజులు హాజరై, ఎక్కువ ప్రశ్నలు అడిగిన రికార్డ్ తనదని నామ పేర్కొన్నారు.పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ తెలంగాణా ప్రయోజనాలు, హక్కులు కాపాడాలంటే నామ నాగేశ్వరరావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రం లో 8 పార్లమెంట్ స్థానాలను బీఆర్ ఎస్ పార్టీ గెలవబోతుందని, మరో 4 స్థానాల్లో గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు. ప్రజల ఎజెండానే మన ఎజెండాగా చేసుకుని, ఎన్నికల్లో నామ విజయం కోసం దూసుకుపోవాలన్నారు. కాంగ్రెస్ మోసం వల్ల పునరాలోచనలో ఉన్న ప్రజల్ని చైతన్య పర్చాలన్నారు. 10 ఏళ్ళు కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి తో సుభిక్ష రాష్ట్రంగా చేస్తే కాంగ్రెస్ వచ్చి సంక్షోభంలోకి నెట్టిందని చెప్పారు. ఇప్పుడు ప్రజలకు, కాంగ్రెస్ మధ్య లింక్ తెగిపోయిందని, ప్రజలతో మమేకమై, బీఆర్ ఎస్ విజయానికి సమైఖ్య గా పని చేయాలన్నారు.420 హామీలతో ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని మధు పిలుపునిచ్చారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా కష్టపడి నామ నాగేశ్వరరావు విజయానికి కృషి చేయాలని అన్నారు. నామ 2 లక్షల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ కు కర్రు కాసి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. స్తబ్దత గా ఉన్న ప్రజలతో కలిసి ముందుకు దూసుకుపోవాలన్నారు కార్యకర్తలే పార్టీకి ఆయువుపట్టు, కొమ్మలని, వారిని కాపాడుకుంటామని చెప్పారు.నామ కష్టజీవని, నామ గెలిస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని వద్దిరాజు తెలిపారు. పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి , మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ అభివృద్ధి లో దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్న రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టి, కరువుకు కారణమైన కాంగ్రెస్ ను ఓడించాలన్నారు. పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి బాణోత్ మదన్ లాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జూలూరుపాడు జెట్పీటీసీ భూక్యా కళావతి , పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, రైతు నాయకులు యదళ్ళపల్లి వీరభద్రం, పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, ఏన్కూరు జెట్పీటీసీ బాదావత్ బుజ్జి, ఎంపీటీసీలు వాసిరెడ్డి మోహనరావు, బాణోత్ సరోజిని, మండల నాయకులు ఇంజం పుల్లయ్య, కొనకంచి వెంకటేశ్వర్లు, యాంగ్రాతి మోహన్ రావు, పొన్నం హరిక్రిష్ణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు , మోరం పూడి ప్రసాద్, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి, కృష్ణ ప్రసాద్ పాటు వివిధ గ్రామాల నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**-ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు**
**-పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంబించిన ఎంపి. వద్దిరాజు, బి.ఆర్.ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా, మాజీ మంత్రి పువ్వాడ,ఎమ్మెల్సీ తాతా మధు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం** ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2లక్షల రూపాయల రైతు రుణమాఫీ, రైతుబంధు రూ.15వేలకు, పింఛన్ రూ.4వేలకు పెంచుతామని, వరి క్వింటాలుకు రూ.500 రూపాయలు బోనస్ గా చెల్లిస్తామన్న కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం తెలంగాణ భవన్ లో శనివారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బి.ఆర్.ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మెర రాంమూర్తి తదితరులతో కలిసి పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రదర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు "జై తెలంగాణ.. జైజై తెలంగాణ.. వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి..రైతు రుణమాఫీ, రైతుబంధు రూ.15వేలు, వరి క్వింటాలుకు రూ. 500బోనస్, పింఛన్లను 4వేలకు పెంచుతామన్న హామీలను

# పూర్ణ కుంభం తో స్వాగతం పలికిన అర్చకులు

**-భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు....**



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు** ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా శనివారం సుప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న వ్యయ పరిశీలకులకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికి పూజలు నిర్వహింపజేసి అమ్మ వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# చింతల్ అంగన్వాడీ1 కేంద్రంలోల అన్వేల్ డే సెలబ్రేషన్స్

**-అంగన్వాడీ టీచర్ జి .సునీత**




**ఖిలా వరంగల్.-తరంగాలు** ఖిలా వరంగల్ మండలంలోని 36 వ డివిజన్ చింతల్ 1 అంగన్వాడీ కేంద్రములోని అన్వేల్ డే సెలబ్రేషన్స్ ఐసీడీఎస్ సి డి పి ఓ విశ్వజ సెక్టార్ సూపర్ వైజర్ సుజనా అంగన్ వాడి టీచర్ జి సునీత ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహిచారు.3నుండి 6సంవత్సరాల పిల్లలఅభివృద్ధి సంచిక కార్డులనుఅందులోని అంశాలను వారి తల్లిదండ్రులకు అంగన్వాడీ టీచర్ జి. సునీత వివరించారు.పిల్లలతో తయారు చేయించిన ప్రీ స్కూల్ మెటీరియల్ ను తల్లితండ్రులకు చూపించారు.తదనంతరం ప్రి స్కూల్ సర్టిఫికెట్ పిల్లలకు అంగన్వాడీ సెక్టర్ సూపర్వైజర్ సుజన అందజేశారు. ఈ కార్యాక్రమం లో అంగన్వాడీ టీచర్లు ఎమ్.రాధిక,పి.కోమల, జె రజిత, వి. పద్మ, అనిత, శ్రీమతి దేవి, నాజినిన్ బేగం, కే నిర్మల, సువర్ణ, హెల్పర్లు అంగన్వాడి ఆయాలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.

# నడికూడలో బిఆర్ఎస్ ఖాళీ...



**తరంగాలు /నడికుడ:** పరకాల నియోజకవర్గం నడికూడ మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు నడికూడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో రాయపర్తి మాజీ సర్పంచ్ పర్నెం తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి, మాజీ రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ బొల్లె బిక్షపతి, ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల విక్రమ్ రెడ్డి, ముఖ్య నాయకులు దార్న చంద్రమౌళి, పల్లె సంతోష్, రవికుమార్, చెలుమల్ల ప్రశాంత్ రెడ్డి, పంజాల సారంగపాణి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతి ఒక్కరు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరినీ పార్టీ కాపాడుకుంటుందని అన్నారు. ఈరోజు చేరిన ముఖ్య నాయకులందరికీ తగిన హోదా, గుర్తింపు ఇస్తామని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మరియు నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డా,, కుడ్ల మనహల్ రావు, నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యుడు పెద్దబోయిన రవీందర్ యాదవ్, కోడెపాక అయిలయ్య, బొట్ల అనిల్, చాడ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ చర్లపల్లి, పాడి ప్రతాప్ రెడ్డి, నారగాని కుమారస్వామి, బొమ్మ చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీపక్ జాన్ కు ఘన స్వాగతం పలికిన క్రిస్టియన్ పాస్టర్లు

**-మొదటిసారిగా ఖమ్మం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

శనివారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ వంశీకృష్ణ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపక్ జాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల్లో క్రిస్టియన్స్ కి ఎలాంటి మేలులు జరిగాయని పాస్టర్స్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో మేము ఎవరో కూడా క్రిస్టియన్ మైనార్టీ తరఫునుండి ఏ సహాయము పొందలేదని సమాధానం ఇచ్చారు. ఇందుకుగాను క్రిస్టియన్ మైనారిటీ లో ఎన్ని ఆర్థిక సహాయాలు ఉన్నాయి ఎలాగ మనం పొందుకోవచ్చు అనే అనేకమైన విషయాలను దీపక్ జాన్ వివరించారు. చర్చిలు నిర్మాణం జరిగే విషయంలో గానీ,సంఘాల్లో సహాయం జరిగే విషయాల్లో గాని, ఎవరైనా క్రిస్టియన్ పిల్లలు అవుట్ ఆఫ్ కంట్రీలో చదువుకోటానికి దాదాపుగా 20 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని మైనార్టీ ఇస్తుందనే విషయం గానీ, నిర్మించబడ్డ చర్చిలకు రిపేరు చేసుకోవటానికి ఆర్థిక సహాయం విషయంలో గాని, ఎవరైనా కుటుంబ పోషణ నిమిత్తం కార్లు పొందుకోవడానికి కార్ల విషయంలో గానీ, ఇంకా అనేకమైన విషయాలని చైర్మన్ పాస్టర్లు ముందుకి తీసుకొచ్చారు. గత పది సంవత్సరాల నుండి క్రిస్టియన్ పాస్టర్స్ ప్రభుత్వం ద్వారా నష్టపోయారని, మీరెవరు కూడా ఆ యొక్క మైనార్టీ ఫండ్ పొందుకోలేదని, ఈ సంవత్సరం నుండైనా మన సీఎం రేవంత్ రెడ్డి క్రిస్టియన్ మైనార్టీ ఫండ్ విషయంలో చాలా జాగ్రత్తగా క్రిస్టియన్ మైనారిటీ ఫండ్ క్రిస్టియన్స్ కు మాత్రమే అందాలని, తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా ఎస్సీ నుండి కన్వర్ట్ అయి బీసీగా సర్టిఫికెట్ తీసుకోవాలనుకుంటే అది ఎమ్మార్వో అబ్జెక్షన్ పెట్టడానికి వీల్లేదని అన్నారు. ఎందుకంటే గత మూడు సంవత్సరాల క్రితమే గవర్నమెంట్ తెలంగాణలో ఉన్న ఎమ్మార్వో ఆఫీసులకు నోట్ పంపించిందని, ఎస్సీలు క్రిస్టియన్ గా మారి బీసీసీ సర్టిఫికెట్ పొందాలనుకుంటే ఎమ్మార్వో అబ్జెక్షన్ పెట్టడానికి వీలు లేకుండా ప్రభుత్వం నోట్ పంపిందని అన్నారు. ఇంకా అనేకమైన క్రిస్టియన్ మైనార్టీ నుండి సంక్షేమాలు మీ కొరకు ఎదురుచూస్తున్నాయని వాటిని పొందుకోవటానికి మీరందరూ కూడా అర్హులు కావాలని సూచించారు. నా పదవి కాలం మూడు సంవత్సరాలు ఉంటుందని, ఈ మూడు సంవత్సరాల్లో మీ అందరికీ న్యాయం చేస్తానని అన్నారు. మరి ముఖ్యంగా ఈ రోజున క్రిస్టియన్స్ మీద అనేకమైన దాడులు జరుగుతా ఉన్నాయి. పాస్టర్స్ ని కొట్టడం, బైబిల్ చంపడం, బైబిల్ తగలబెట్టడం, ఇళ్ళ మీదకు పోయి జై శ్రీరామ అని అరవడం, చర్చిల మీద జై శ్రీరామ అని జండాలు కట్టడం, ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. వీటి విషయంలో మనం పోలీస్ స్టేషన్కు వెళ్లి కేసులు పెడితే చిన్న కేసు లాగా పరిగణించి ఈ కేసుల్ని పట్టించుకునే విధానములో లేని పరిస్థితి ఏర్పడింది. అందుకని మన గవర్నమెంట్ రేవంత్ రెడ్డి గవర్నమెంట్ క్రిస్టియన్ విషయంలో ముఖ్యమైన రక్షణ తీసుకోవాలని, ప్రతి జిల్లాలో క్రిస్టియన్ లాయర్స్ ని పెట్టాలని, అలాగే క్రిస్టియన్ పోలీస్ ఆఫీసర్స్ ని ఉంచాలని, క్రిస్టియన్ మీడియా వారిని కూడా ఉంచాలని సీఎం తో సహా మేమందరం కూడా ఆలోచన చేసి ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ ప్రియ నాథ్ ఏక్నికల్ ప్లాట్ఫామ్ డైరెక్టర్ హైదరాబాద్, రక్షణ టీవీ డైరెక్టర్ ప్రసాద్ చౌదరి, బ్రదర్. రాయడిన్ రోచ్ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ నాయకులు, పాస్టర్ సిహెచ్ రమేష్ బాబు, పాస్టర్ తిమోతి,పాస్టర్ వేముల సత్యం, పాస్టర్ రమేష్ పాల్, పాస్టర్ సామ్యూల్ ఫిన్ని, పాస్టర్ జె ఎస్ ఫిలిప్, పాస్టర్ సామ్యూల్,పాస్టర్ రత్నం, పాస్టర్ ప్రసంగి, పాస్టర్ జయరాజ్, పాస్టర్ జకరయ్య, పాస్టర్ పాల్ సంజీవరావు, పాస్టర్ ఎం సంజీవరావు, పాస్టర్ కృపా రక్షణ, పాస్టర్ జగన్,పాస్టర్ బాలస్వామి, పాస్టర్ ఆదాం, తదితర క్రైస్తవ నాయకులు సేవకులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ లకు ఓట్లడిగే నైతిక హక్కులేదు

**-కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్**



**తరంగాలు //వైరా టౌన్ //**

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ లకు ఓట్లడిగే నైతిక హక్కు లేదని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్దమునగాల లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కేంద్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నదన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చిన బీజేపీ ఉద్యోగాల కల్పనలో విఫలమైందన్నారు. విభజన హామీలు అమలు చేయకుండా, అన్నిరంగాల్లో తెలంగాణకు అన్యాయం చేసిన బీజేపీ నేతలు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని పరికపల్లి శ్రీనివాస్ ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలు ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐలను ఉసిగొల్పి ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని పరికపల్లి అన్నారు. "నిన్నటివరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏది చేసినా ఒప్పేనటా, ఆనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు. ఇవాళ అదే పని కాంగ్రెస్ చేస్తే తప్పన్నట్లు మాట్లాడుతున్నారు. అధికారం పోయేసరికి కేటీఆర్ అసహనంతో మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో రైతులకు ఎలాంటి సమస్యలు లేకున్నా, వీళ్లే కృత్రిమంగా సమస్యలు సృష్టిస్తున్నారు." అని పరికపల్లి శ్రీనివాస్ దుయ్యబట్టారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను మరోసారి ఓడించి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పరికపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు.

# కుత్బుల్లాపూర్ లో బిఆర్ఎస్ కు షాక్.



**తరంగాలు-కుత్బుల్లాపూర్**

ఈ రోజు టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి సమక్షంలో కుత్బుల్లాపూర్ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్లు తంగా లక్ష్మా రెడ్డి,కే. జైరాం, మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రషీద్,సీనియర్ నాయకులు వల్లెపు కృష్ణ గౌడ్,మీర్జా రషీద్ బేగ్, ముువ్వా రవికిరణ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# నల్లమోతు రవికుమార్ ను పరామర్శించిన మంత్రి తుమ్మల



**తరంగాలు //ఖమ్మం టౌన్//**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువజన నాయకులు నల్లమోతు రవికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసి వారు ఖమ్మం పట్టణంలోని కిమ్స్ హాస్పిటల్ లో వైద్య సేవల నిమిత్తం నిమిత్తం ఉన్నారని తెలుసుకొని హాస్పిటల్ కు స్వయంగా వెళ్లి వారిని పరామర్శించిన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్,రాయల నాగేశ్వరావు, బాలసాని లక్ష్మీనారాయణ,అబ్దుల్ రషీద్,పోట్ల వీరేందర్,చావా నారాయణరావు,కమతం రామకృష్ణ,పుచ్చకాయల వీరభద్రం, గజ్జలి వెంకన్న, ఓబీసీ నాయకులు బమ్మిడి శ్రీనివాసరావు యాదవ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాధితుడికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి**

రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్) దరియా తండా లో తేజవత్ సంతోష్ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి ,ఆరోగ్య పరిస్తితి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు సైబర్ నేరగాళ్ల అరెస్ట్

**-రిమాండ్ కు తరలించిన సైబర్ క్రైమ్ పోలీసులు**

**-ఖమ్మం సిపి సునీల్ దత్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని మోసాలు చేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నల్గొండ జిల్లాకు చెందిన పారేపల్లి సాయి కృష్ణ సాయి 26 సం,, అతని సహచరుడు పెట్రోల్ బంక్లో ఉద్యోగి అయిన రావులపాటి శివ, 21 సం, ఇద్దరు నిందుతులు హైదరాబాద్లోని ఎల్బీ నగర్లో నివాసం వుంటూ..వెబ్సైట్లో వివిధ ఇంజినీరింగ్ కాలేజీల హెచ్ఓడీల సంబంధించిన ఫోన్ నెంబర్లు సేకరించి హెచ్ డి లకు ఫోన్ చేసి తమ పాత విద్యార్థిగా, ఐ వి ఏం కంపెనీలో ఉద్యోగం చేసినట్లుగా పరిచయం చేసుకుని కాలేజ్ విద్యార్థులకు పలు మల్టీనేషన్ కంపెనీలలో బ్యాక్ డోర్ ఉద్యోగ అవకాశం కల్పిస్తాని నమ్మించారు. కాలేజ్ హెచ్ వో డి లు సైతం వారి మాయలో పడి ఐటి కంపెనీలో ప్లెస్ మంట్ కోసం ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సైబర్ నేరగాళ్ల ఇచ్చిన ఫోన్ నెంబరును అయా కాలేజ్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు. నిరుద్యోగ యువత/విద్యార్థులు కాలేజ్ హెచ్ వో డి లు ఇచ్చిన నెంబర్ కావడంతో నిర్భయంగా ఫోన్ నెంబర్ కు కాల్ చేశారు. విద్యార్థులకు ఉద్యోగం ఆశ చూపి వల వేసిన సైబర్ నేరగాళ్లు ముందుగా 35 వేలు చెల్లించాలని, కంపెనీ జీతం వచ్చిన తరువాత మరో 35 చెల్లించాలని నమ్మించి మోసం చేయడం మొదలుపెట్టారు. ఖమ్మం కు చెందిన ఇద్దరు యువతల నుండి 70 రూపాయలు యు పి ఐ పే ద్వారా చెల్లించారు. తదుపరి రోజు ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో మోస పోయినట్లు గుర్తించిన బాధితులు మార్చి 27 న చేసిన ఫిర్యాదుతో క్రైమ్ నెంబరు 04/2024 యు/ఎస్. 420 ఐ పి సి సెక్షన్. 66(డి)ఐటీ చట్టం ప్రకారం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. విచారణ చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులకు ఖమ్మంతో పాటు కరీంనగర్, నల్గొండ, హైదరాబాదు, జగిత్యాల, గుంటూరు, రాజమండ్రి జిల్లాలో సుమారు 50 మంది బాధితులు వున్నట్లు గుర్తించామని తెలిపారు. ఐ పి ఎల్ లో బెట్టింగ్కు, జాల్సలకు అలవాటు పడిన నిందుతులను చాకచక్యంగా ఖమ్మం కొత్త బస్టాండులో ఏప్రియల్ 18 న అదుపులోకి తీసుకొని ఏప్రియల్ 19న రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ తరహ సైబర్ మోసాగాళ్లు ఎక్కడ కనిపించారని, చేసే ఫోన్ నెంబరుతో బ్యాంక్ అకౌంట్లు, ఫోన్ పే, గూగుల్ పే,యుపి ఐ అకౌంట్లు వుండవని తెలిపారు. సమయానుకూలంగా వ్యాపారుల దగ్గరకు వెళ్లి పలు వ్యాపారాలు చేస్తున్నట్లు నమ్మించి ఫోన్ లో నెట్వర్క్ సమస్య వుందని, ఫ్రెండ్స్ యుపి ఐ ద్వారా డబ్బులు మీ అకౌంట్ పంపిస్తారని, మీదగ్గర నుండి క్యాష్ ఇవ్వగలరని నమ్మించి నగదు తీసుకొని వెళ్తుంటాడని తెలిపారు. నిందితుల నుంచి మూడు సెల్?ఫోన్లను, లక్ష పది వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. ఇలాంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. సైబర్ క్రైమ్ మొదటి కేసు సమర్ధవంతంగా చేధించిన సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణింద్ర,సిఐ శివ కుమార్, ఎస్సైలు రంజిత్, విజయకుమార్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# బీజేపీ లో చేరిన సీపీఎం ముఖ్య నేతలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామానికి చెందిన సిపిఎం ముఖ్య నాయకులు శనివారం బీజేపీ లో చేరారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి అధ్వర్యంలో పార్టీ పార్లమెంటు క్యాంపు కార్యాలయంలో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి వినోద్ రావు సమక్షంలో అద్దంకి గురున్నాధం, గోపి, మహేష్, సాయి, వెంకటేష్, హరి, సురేష్, ఉపేందర్, చైతన్య, మహేష్, నర్సింహా, వీరబాబు, హరికృష్ణ, శంకర్, ఏలూరి కిరణ్ మరియు 50 మంది యువకులు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి, పేద బడుగు బలహీన వర్గాలు కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ లో చేరారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం కోసం కృషి చేయాల్సిందిగా వినోద్ రావు వారిని కోరారు. గత ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత వారి స్వలాభం కోసం చూసుకున్నారే కానీ జిల్లా అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఈసారి ఖమ్మంలో కమలం జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా నున్న రవి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం మాత్రమే కొనసాగుతుందన్నారు. గిరిజనులకు కేవలం బీజేపీ మాత్రమే న్యాయం చేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు భాన్య నాయక్, గజ్జెలశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# ఆరెకటికలను కించపరుస్తూ మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

**తక్షణమే క్షమాపణ చెప్పి తన మాటలు వెనక్కి తీసుకోవాల్సిందిగా హెచ్చరించిన ఆరెకటికలు...**

**తరంగాలు :వరంగల్ ప్రతినిధి**

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు నీ మాటలు వింటుంటే విడ్డూరంగా ఉంది నువ్వు చిన్నపిల్ల వాడి లాగా లేద మతిమరుపు వాడి లాగా మాట్లాడుతున్నావ్ తెల్లం వెంకటరావు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు నువ్వు మాట్లాడుతున్ నీవు ఎలా మాట్లాడుతున్నావ్ అంటే టిఆర్ఎస్ పార్టీ నుండి భిఆర్ఎస్ పార్టీగా మార్చిన మీరు సిగ్గు లేక మానం లేక నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు ఆరెకటిక కులస్తుల చేతిలో గొర్రె లాగా అనే మాట మాట్లాడారు మీరు నిజంగా మనిషి అయినా లేదా మీ పార్టీలోని నాయకులు ఎవరే గాని మీకు సిగ్గు శరం అనేది ఉంటే ఆరే కటిక సూర్యవంశ సంఘం విమర్శించడానికి నీకు ఎంత మాత్రమూ అర్హత లేదు ఒకవేళ విమర్శించిన టిఆర్ఎస్ నాయకులు ఎవరైనా గాని దొంగలైతేనే విమర్శిస్తారు. ఏమనుకుంటున్నారు మీరు. మేము మాంసము , బోటి గాని, కాళ్లు తలకాయలు గాని, శుభ్రం చేసి అమ్ముతే తిని కూర్చునే మీరు తిని కూర్చునే మీరు మా ఆరెకటిక కులాన్ని పట్టుకొని కటికోని చేతిలో



గొర్రె లాగా బలవుతున్నారని ఎలా మాట్లాడతావు మీకు సిగ్గు శరం చీము నెత్తురు వీటిలో ఏదైనా ఉంటే వెంటనే ఉపసంహరించుకో నీ మాటలను వెనక్కి తీసుకో ఆరెకటక కులం అంటే ఏమనుకున్నావు నీలాగా దొంగ ద్యాములు కట్టి భూములు కబ్జా చేసి అధికారం ఉన్నప్పుడు ఎవరిని వాడితే వారిని బెదిరించి ఇష్టానుసారంగా వ్యవహరించి అప్పుడు మొగోని లెక్క మీసం వెళ్లేసి ఇప్పుడు ఆడంగులు లెక్క జైల్లో కూర్చొని ఊచలు లెక్క పెట్టే కులం కాదు జాగ్రత్త రేగకాంతారావు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు నువ్వు కానీ మీ నాయకుడు ఎవరైనా కానీ ఎదుటివారిని విమర్శించేటప్పుడు ఆలోచించి మాట్లాడాలి అలా మాట్లాడిన వాళ్లను మనుషులు అంటారు లేకపోతే జంతువులకైన హీనం అనేది గుర్తిస్తారు జాగ్రత్త ఇకముందు ఆరెకటిక కులం గురించి మాట్లాడితే ఆ కులం గురించి గానీ దాని విలువ గురించి గానీ తెలుసుకొని మాట్లాడితే బాగుంటది లేకపోతే ఆరెకటిక సూర్యవంశం సంగం కులస్తులు ఏకమైతే నువ్వు కాదు కదా నిన్ను పెట్టినోడు కూడా మిగిలాడు జాగ్రత్త వెంటనే కట్టుకొని చేతులకు గొర్రెలు నమ్మేలాగా మాట్లాడిన మాటకు ఎక్స్ ఎమ్మెల్యే రేగా కాంతారావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరైనా గాని జాగ్రత్తగా మాట్లాడాలి లేకపోతే తగిన శాస్తి చేయక తప్పదు జాగ్రత్త అన్నారు.

# రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన...

**- మోకుదెబ్బ నాయకులు...**



**తరంగాలు ప్రతినిధి/దుగ్గొండి**

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన కందుల రామచంద్రయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు . శనివారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నాయకులతో కలిసి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుమారులు ఐలయ్య గౌడ్,కుమారస్వామి గౌడ్,రమేష్ గౌడ్ లతో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు గుండెబోయిన రమేష్ గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శులు జునూరి నరేష్ గౌడ్, దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అరెల్లి ప్రకాష్ గౌడ్, కక్కెర్ల సుభాష్ గౌడ్,ముత్యాల చంద్రమౌళి గౌడ్,కందుల పవన్ గౌడ్,సంవర్షన్ గౌడ్,నితిన్ గౌడ్,సిద్ధార్థ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అభ్యర్థుల ఖర్చులు పక్కాగా నమోదు చేయాలి

**-ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా..**



**తరంగాలు-వరంగల్ జిల్లా బ్యూరో**

అభ్యర్థుల ఖర్చులు పక్కాగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగాఅధికారులను ఆదేశించారు. వర్ధన్నపేట ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని వర్ధన్నపేట అసంబ్లీ సెగ్మెంట్ ఏ ఆర్ ఓ, కార్యాలయాన్నీ వ్యయ పరిశీలకులు సందర్శించి ఆర్డిఓ సిదం దత్తుతో కలసి ఎన్నికల వ్యయ నమోదు తీరును పరిశీలించారు. అకౌంటింగ్ టీంలు నమోదు చేస్తున్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ వరంగల్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వి.ఎస్.టి., వి.వి.టి లు ఆయా అసంబ్లీ సెగ్మెంట్లలో ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు,




అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు అన్నింటిని వీడియోసర్వేయలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులతో సమన్వయం చేసుకోని షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లో తప్పకుండా నమోదు చేసి పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలన్నారు. అంతకుముందు వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా వర్ధన్నపేట మండలంలోని డిసి తండా చెక్ పోస్టు ను ఆకస్మికంగా సందర్శించి స్టాటిక్ సర్వేలేన్స్ టీం రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. ప్రలోభాలకు గురి చేసే చర్యలను అరికట్టేందుకు నిత్యం గట్టి నిఘా



ఉంచాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగ నారాయణ, అకౌంట్ టీంలు, ఎస్ ఎస్ టి బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం

**-వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మేకల సుమన్....**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

బహుజనుల రాజ్యాధికారమే ధర్మ సమాజ్ పార్టీ లక్ష్యం అని వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మేకల సుమన్ అన్నారు. శనివారం ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) నుండి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా మేకల సుమన్ మొదటి సెట్ నామినేషన్ వేశారు . ఈ సందర్భంగా వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య కి నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం డి ఎస్ పి అభ్యర్థి మేకల సుమన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మా పార్టీకి చెప్పుల గుర్తు కేటాయించి దనీ, ధర్మం కోసం, న్యాయం కోసం , బహుజనుల రాజ్యాధికార సాధన కోసం మా పార్టీ పని చేస్తుందని, అగ్రవర్ణ మనువాదులకు మద్దతిచ్చే మరియు మతతత్వ భావజాలాన్ని ప్రజల్లో పెంపొందిస్తున్న భా జ పా, కాంగ్రెస్, భా రా స పార్టీలను ఓడించి దేశ ప్రజలను కాపాడాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పూసల సాయిబాబా, వరంగల్ జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కొట్టె ఏసోబు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్కూరి సునీల్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బరిగెల బాబు, మరియు వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు రవి, మల్లికార్జున్, అరుణ్, శ్రావణ్, ప్రవీణ్, విష్ణు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ లో జరిగే సదస్సును జయప్రదం చేయండి

**-విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



కాకతీయ యూనివర్సిటీలో ఏప్రిల్ 23 న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. పాఠ్యపుస్తకాల్లో అశాస్త్రీయ భావజాలాన్ని పెంపొందించే నూతన జాతీయ విద్యా విధానం-2020 ని రద్దు చేయాలని కోరుతూ,కాకతీయ యూనివర్సిటీలో ఏప్రిల్ 23న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కామర్స్ సెమినార్ హాల్ ఉదయం 10:30 గంటలకు సదస్సు జరుగుతుందని,ఈ సదస్సుకు విద్యార్థులు,మేధావులు,ప్రజాస్వామికవాదులు హాజరై జయప్రదం చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఓయూ ప్రొఫెసర్ పద్మజాషా తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. దేశంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు వలన జరిగే పర్యవసనాలు ఈ సదస్సులో చర్చించి,భవిష్యత్ పోరాట కార్యాచరణను ప్రకటించడం జరుగుతుందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఏఐఎస్ఎఫ్,పి.డి.ఎస్.యు ఎస్.ఎఫ్.ఐ,యు.ఎస్.ఎఫ్.ఐ, బి.ఎస్.ఎఫ్,ఏ.బి. ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి,రహెమాన్,బి. నరసింహారావు,భాష బోయిన సంతోష్,మాలోత్ రాజేష్,శివ కుమార్,సాయి కిరణ్,పృధ్విరాజ్, జస్వంత్,పరిమళ,వేల్పుల చరణ్ మచ్చ పవన్ కళ్యాణ్,నరేందర్,బండారి పృథ్వీరాజ్,అనూష,కావేరి, మమత,లక్ష్మి,వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై సర్వోదయ దృష్టి

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అనేది వరంగల్‌లో ఉన్న సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్,సమాజంలోని అణగారిన,బలహీనమైన పేద వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నది. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అభివృద్ధి సంక్షేమ జోక్యాల ద్వారా పేద అణగారిన వర్గాల జీవితాలను మారుస్తుంది. ఈ ప్రయత్నంలో సర్వోదయ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు,అంతర్జాతీయ నిధుల భాగస్వాములు సి ఎస్ ఆర్ సపోర్టింగ్ ఏజెన్సీలతో కలిసి పనిచేయడం ప్రారంభించింది గత 30 సంవత్సరాలుగా మహిళా సాధికారత అమలులో ప్రధాన పాత్ర పోషించింది. 65 గ్రామాల్లో అవగాహన కల్పించడం ద్వారా లింగ ఆధారిత హింసను నిరోధించడం ద్వారా మహిళా పోలీసు స్టేషన్‌లలోని మహిళా సహాయక కేంద్రాల ద్వారా దాదాపు 29675 మంది ప్రాణాలతో బయటపడిన మహిళల సమస్యలను పరిష్కరించడం, సేంద్రీయ వ్యవసాయంపై 3625 మంది మహిళా రైతుల నైపుణ్యాలు పరిజ్ఞానాన్ని మెరుగుపరచడం ద్వారా సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం,3500 మంది వ్యవసాయ వితంతువులకు మద్దతు ఇవ్వడం ద్వారా జీవనోపాధిని పొందేందుకు వ్యవసాయాన్ని కొనసాగించడానికి వడ్డీ లేని రుణాలను రుజువు చేయడం,మహిళలు,కౌమార బాలికలు,యువత కోసం కంప్యూటర్ టైలరింగ్ ట్రేడ్‌లలో వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాలను స్థాపించారు. సర్వోదయ 9085 మంది మహిళలకు టైలరింగ్‌లో,458 మంది




మహిళలకు కంప్యూటర్ కోర్సులో స్వయం ఉపాధి కల్పించేందుకు శిక్షణ ఇచ్చింది. జిల్లాలో దాదాపు 1028 మంది వాణిజ్య సెక్స్ కార్మికులు 185 మంది ట్రాన్స్‌జెండర్లతో సర్వోదయ లక్ష్య జోక్యాలను కూడా అందిస్తోంది. సర్వోదయ సృష్టించిన ప్రభావాన్ని చూసి, సామాజిక న్యాయాన్ని సాధించడం కోసం కమ్యూనిటీలను మార్చడం ద్వారా సర్వోదయ ప్రతిష్టాత్మకమైన "వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్", లండన్, యు కే, సోషల్ వర్క్‌లో 2 సార్లు జాతీయ స్థాయిని కలిగి ఉన్న ఉత్తమ ఎన్ జీ ఓ తో సహా జాతీయ అంతర్జాతీయ గుర్తింపులను పొందింది. 2 సార్లు రాష్ట్ర స్థాయిలో ,14 సార్లు జిల్లా స్థాయిలో సర్వోదయ కట్టుబడి ఉంది స్థిరమైన స్వయం-శాశ్వతమైన మార్పు కోసం పని చేస్తూనే




ఉంది,మహిళలు, బాలికలు,కుటుంబాలు సంఘాలు విశ్వాసం పొందేందుకు వారి స్వంత బాధ్యతను చేపట్టడంలో సహాయపడే నైపుణ్యాలు జీవితాలు వ్యవస్థలను తీసుకురావడం.కోసం సర్వోదయ కట్టుబడి ఉంది.

తరంగాలు
Tharangalu Daily News Paper

## ఎస్ ఏ-2 పరీక్షలను పరిశీలించిన సెక్టోరియల్ అధికారి యుగంధర్



**తరంగాలు -పెబ్బేరు**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి యుగంధర్ మరియు పెబ్బేరు మండల విద్యాధికారి జయరాములు పరిశీలించారు. సమ్మేటివ్ అసెస్మెంట్-2 పరీక్షలలో భాగంగా శనివారం సైన్స్ పరీక్షను నిర్వహించారు. ప్రతి రోజు పరీక్షలను నిర్వహించిన వెంటనే మూల్యాంకనం పూర్తి చేసి పాఠశాల చివరి రోజు విద్యార్థులకు ఫలితాలను విద్యార్థులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి వినోద్ రావు

### ఖమ్మంలో ఈ సారి కమలమే: పొంగులేటి సుధాకర్ రెడ్డి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం లోక్ సభ బీజేపీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావు శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. వినోద్ రావు అభ్యర్థిత్వాన్ని కర్ణాటక- తమిళనాడు బీజేపీ కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి బలపర్చారు. బీజేపీ ఖమ్మం అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షుడు రంగా కిరణ్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ నామినేషన్ పాత్రలను స్వీకరించారు.అనంతరం మీడియా పాయింట్ లో విలేకరులతో మాట్లాడుతూ- నామినేషన్ వేసిన వినోద్ రావు కి అభినందనలు తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని సుధాకర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం ఉందననీ, ఎన్డీఏ పొందే 400 పై చిలుకు నియోజకవర్గాల్లో ఖమ్మం కూడా ఉంటుందని చెప్పారు. గడిచిన పది సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి అమలు పరిచిన సంక్షేమ పథకాలను చూసి దేశ ప్రజలు బీజేపీ కి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అయిదవ స్థానంలో ఉందని, మూడో సారి బీజేపీ కి ఓటు వేసి వారిని ప్రధానిగా చేస్తే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లో మన దేశం మూడవ స్థానానికి వెళ్తుందని అన్నారు. వినోద్ రావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ దేశాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్న మోడీ ని మళ్ళీ ప్రధానిగా గెలిపించాలని అన్నారు. తన విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఉదయం 11 గంటలకు నామినేషన్ వేయడానికి ముందు వినోద్ రావు కుటుంబ సమేతంగా పట్టణంలోని శ్రీ స్థంబాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో స్వామి వారి ఆశీస్సులతో ఖమ్మం ప్రజలు ఆశీర్వదించి తనని గెలిపించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వంశ రాజు, మాజీ మంత్రి సుజన కృష్ణ రంగారావు తో పాటు బీజేపీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే




**తరంగాలు/ పరకాల:**
వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పరకాల నియోజకవర్గ కేంద్రంలోని లలిత కన్వెన్షన్ హాల్లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి ఉప సభాపతి బండా ప్రకాష్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, తాటికొండ రాజయ్య, రాష్ట్ర నాయకులు లింగంపల్లి కిషన్ రావు, ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డా.మారెపల్లి సుధీర్ కుమార్ గెలుపుకోసం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశంలో పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం, పరిధిలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మాజీ సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, సమన్వయ కమిటీ సభ్యులు, మండల మరియు డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ కమిటీల సభ్యులు, యూత్ నాయకులు, మహిళనాయకురాళ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి బియ్యం అందజేత

### '-మేడిగడ్డ తండా మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ ఆధ్వర్యంలో



**తరంగాలు-ఆమనగల్లు**
రంగారెడ్డి జిల్లా. అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ లో నిరుపేద కుటుంబానికి చెందిన నేనావత్.లక్ష్మీ-పాండు నాయక్ కనిష్ట పుత్రిక మాధవి వివాహానికి మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 100 కేజీల బియ్యాన్ని మేడిగడ్డ తండా కాంగ్రెస్ పార్టీ యూవజన నాయకుడు విజయ్ రాథోడ్ చేతుల మీదుగా బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ మేడిగడ్డ తండాలో ఇప్పటి సుమారు 38 మంది కుటుంబాలకు తండా మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ వారి వంతు సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం మల్లేష్ నాయక్ కు వారి కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్.లోక్య నాయక్. సుధాం సింగ్ మరియు

## రైతుకి చేయూత



**తరంగాలు-ఆమనగల్లు**
అమనగల్ మండలంలోని ఆకుతూటపల్లి గ్రామంలో నిన్న జరిగిన వాతావరణ గాలి వాన వల్ల పిడుగు పడి రైతు దొడ్డావోణీ సతయ్య ఆవు చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆకుతోటపల్లి ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణ రైతును పమర్శించి వారికీ 3000రు ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చేపిస్తాం అని హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా మాజీ వార్డ్ నెంబర్ నరసింహ, హై స్కూల్ మాజీ చైర్మన్ సత్యం, దొడ్డమోని ఈదమయ్య ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ దొడ్డమోని కృష్ణయ్య, వెంకటాపురం శివ తదితరులు..

## ఘనంగా బొడ్రాయి పండుగ



**తరంగాలు-ఆమనగల్లు**
ఆమనగల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సము పండుగ కార్యక్రమంలో ఆకుతోటపల్లి ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణ, మాజీ సర్పంచ్ శ్రీపతి రజిత శ్రీనివాస్ రెడ్డి,గ్రామ ప్రజలతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ నర్సింహా,మాజీ హై స్కూల్ చైర్మన్ సత్యం,కమ్మరి రాజు, మల్లేష్, రమేష్,శేఖర్ కర్ణాకర్ రెడ్డి మరిపాకుల యాద్దమ్మ కమ్మరి గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు..

# కేంద్రంలో కాంగ్రెస్ వచ్చేది లేదు... సచ్చేది లేదు..

### -వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్....






**తరంగాలు ప్రతినిధి/భూపాలపల్లి**
కేంద్రంలో కాంగ్రెస్ వచ్చేది లేదు... సచ్చేది లేదని వరంగల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఆరురి రమేష్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం జూకల్ గ్రామం నుండి చిట్యాల మండల కేంద్రం వరకు బిజెపి నాయకులు నిర్వహించిన బైక్ ర్యాలీలో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి గెలిపించండి. ఈ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికలు కాదు, కేంద్ర ఎన్నికలు ఆలోచించి ఓటు వేసి మోడీని మళ్లీ కేంద్రంలో అధికారంలో ఉంచాలన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎప్పుడు అల్లర్లు, బార్డర్లో లొల్లిలు, మత ఘర్షణలు, బాంబు పేలుళ్ల ఉండేవన్నారు.మోడీ ప్రధాన మంత్రి అయ్యాక దేశం అన్నిట్లో అగ్రగామిగా నిలిచింది. కరోనా సమయంలో దేశ ప్రజలు ఇబ్బంది పడోద్దని ఉచిత వ్యాక్సిన్ లు పంపిణీ చేసి ప్రజలకు అండగా ఉన్నారు.చిట్యాల మండలంలో పేద ప్రజలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములకు పట్టాలు మంజూరు చేయించే బాధ్యత నేను తీసుకుంటా.నేను వర్ధన్నపేట నియోజకవర్గంను 10 సంవత్సరాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపాను. అదే విధంగా వరంగల్ పార్లమెంట్ ని కూడా అదే విధంగా అభివృద్ధి చేసే బాధ్యత నాది.భూపాలపల్లి చీరకాల కోరిక రైల్వే లైన్ తీసుకొని వస్తాను.ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాను.నాయిపాక మరియు కోటంచ ఆలయాలను టూరిజం కింద అభివృద్ధి చేస్తాను. చిట్యాల ప్రజలు చాలా చైతన్యవంతులు ఆలోచించి ఓటు వేసి బిజెపి కి మెజార్టీ ఇస్తారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా విఫలమైనవి.రాష్ట్రంలో బిజెపి - మోడీ హవా కొనసాగుతోంది.మీ అమూల్యమైన ఓటు బీజేపీ కమలం పువ్వుకి వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు... ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా



అధ్యక్షులు నిషిదర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మార్తినేని ధర్మరావు, రాష్ట్ర నాయకులు గరికపాటి మోహన్ రావు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, హన్మకొండ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి, పార్లమెంటరీ ప్రబారి మురళిధర్, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి, అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్టు ఉగాది పురస్కారాలు"

-డాక్టర్ అప్పాల సుధాకర్ కి జీవన సాఫల్యత పురస్కారం...
- వివిధ రంగాల్లో సేవలందించిన వారికి ఉగాది పురస్కారాలు అందజేసిన....
-ట్రస్టు చైర్మన్ మోత్కూరి రాము...



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**
శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హన్మకొండ లోని సాయిబాబ కళ్యాణ మండపంలో ఉగాది పురస్కారాలు అందజేశారు. శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మోత్కూరి రాము చేతుల మీదుగా ప్రముఖ డాక్టర్ అప్పాల సుధాకర్ జీవన సాఫల్యత పురస్కారం అందుకున్నారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్టాతులైన విద్యావేత్తలు, వైద్యరంగ నిపుణులు, సామాజిక సేవ రంగాల్లో సేవలందిస్తున్న వారికి ఉగాది పురస్కారాలు అందజేశారు. డి ఎం హెచ్ ఓ హన్మకొండ డాక్టర్ సాంబశివరావు, టీఎన్జీవోహన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, యోగా గురు రమేష్ , ప్రముఖ న్యాయవాది సునిత , టిల్యాబ్ మేనేజర్ కుమారి కౌముది, వైద్య ఆరోగ్యశాఖ నుండి వేముల అశోక్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకన్న లకు ఉగాది పురస్కారాలు అందుకున్నారు. తదనంతరం వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మోత్కూరి రాము మాట్లాడుతూ శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్ట్ సంస్థ ద్వారా పలు రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని గుర్తించి వారిని ఘనంగా సన్మానించి, పురస్కారాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పద్మజ, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## జనం వద్దకు జూపల్లి..జూపల్లి వెంటే కొల్లాపూర్ ప్రజలు.

-బోడ బండ తాండ ప్రజలతో సమావేశమైన మంత్రి జూపల్లి.



**తరంగాలు-కొల్లాపూర్**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు కొల్లాపూర్ మండలం బోడబండ తాండ గ్రామంలో గిరిజన ప్రజలతో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు సమావేశమయ్యారు.వారి గ్రామంలో ఉన్న సమస్యలు మరియు గిరిజన తాండ వాసులు ఎదుర్కుంటున్న సమస్యలపై వారితో చర్చించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించామని,పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇందిరమ్మ రాజ్యం తెస్తామని,అందుకోసం స్వయంగా తానే గ్రామాలలో పర్యటించి పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తానని వారు అన్నారు. మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి ని గెలిపించాలని కోరారు.ప్రతిగా స్పందించిన గిరిజన ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి మా గిరిజనులకు అండగా ఉన్నది కాంగ్రెస్ పార్టీ నే అని మా గిరిజన ప్రజల మద్దతు ఎల్లప్పుడూ కాంగ్రెస్ కే ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు...

## ఎన్నికల బాండ్లపై నిర్మల వ్యాఖల దుమారం


-సుప్రీం తీర్పునే అపహాస్యం చేస్తారా
-విమర్శలు గుప్పించిన కాంగ్రెస్



**తరంగాలు-న్యూఢిల్లీ,**
ఇంద్రంలో భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే.. ఎన్నికల బాండ్ల పథకాన్ని పునరుద్ధరిస్తామంటూ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ అన్నారు. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. 'సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధం అంటూ తీర్పు ఇచ్చిన ఎన్నికల బాండ్ల పథకాన్ని తాము తిరిగి అధికారంలోకి వస్తే.. మళ్లీ తీసుకువస్తామని కేంద్రమంత్రి సీతారామన్ ప్రకటించారు. 'పే పీఎం స్కామ్' కింద భాజపా రూ.4 లక్షల కోట్లు దోచుకున్న విషయం మనకు తెలిసిందే. మళ్లీ ఇప్పుడు ఆ దోపిడీని కొనసాగించాలనుకుంటున్నారు. ఈసారి ఎంత దోచుకుంటారో..? అందుకే ఈ ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవి. అదృష్టవశాత్తూ ఈ అవినీతి దళం బయటకు వెళ్లిపోతుందని క్షేత్రస్థాయి నివేదికలు వెల్లడిస్తున్నాయి' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు ఫిబ్రవరిలో సంచలన తీర్పు వెలువరించింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈమేరకు సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునిచ్చింది. ఎటువంటి వివరాలు తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడం అంటే సమాచార హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొంది. విరాళాలు ఇచ్చినవారి పేర్లు రహస్యంగా ఉంచడం తగదని, ఇది ఆదాయపు పన్ను చట్టాన్ని కూడా ఉల్లంఘించినట్లు అవుతుందని తెలిపింది.

## బీఆర్ఎస్ గెలవడానికి కాదు.. డిపాజిట్లు తెచ్చుకోవడానికి పోరాటం చేయాలి

-రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి




**తరంగాలు,-హైదరాబాద్**
రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడిపోయి 5 నెలలు అయినా సరే ఓటమిని ఒప్పుకోలేకపోతుందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు బీఆర్ఎస్ ప్రవర్తిస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. కామారెడ్డిలో కేసీఆర్ ను ఓడించింది బీజేపీనే.. ఈ విషయం కేటీఆర్ కు గుర్తులేదా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన గులాబీ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కుమార్తె లిక్కర్ మాఫియా కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ కూరుకుపోయిందని విమర్శించారు. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని బీఆర్ఎస్ ఓట్లు అడుగుతోంది అంటూ కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిల్లో బీఆర్ఎస్ గెలవడానికి కాదు.. డిపాజిట్లు తెచ్చుకోవడానికి పోరాటం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ప్రస్తుతం అయోమయంలో ఉందన్నారు. గ్యారంటీల పేర్లతో గారడీలు చేసి రేవంత్ రెడ్డి ఓట్లు దండుకున్నారుని ఆరోపించారు. ఇప్పుడేమో ఆగస్టు 15 కల్లా హామీలను అమలు చేస్తామంటున్నారు. ఇప్పటి వరకు చేయనిది.. ఆ వెంటనే గ్యారెంటీలని అమలు చేస్తారా..? అంటూ ప్రశ్నించారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

-ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన...
-అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి....





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద, ల్యాబర్తి,బొక్కలగూడెం, ఐకేపీ కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి శనివారం తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వర్షాలకు తడవకుండా టార్పలిన్ల తో కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.తాలు లేకుండా చూసుకోవాలన్నారు.వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుండి గోదాంలలోకి షిఫ్ట్ చేయవలసిందిగా పాడి ప్రోక్యూర్మెట్ సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం శ్రీమాత రైస్ మిల్ (వర్ధన్నపేట), వీరభద్ర వర్ధన్నపేట, లక్ష్మి గణపతి ఇల్లంద రైస్ మిల్లులును తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఎం సివిల్స్ సప్లయ్ సంధ్యరాణి, డి సి ఎస్ ఓ శివ ప్రసాద్, డి టి కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## నేను కరెంట్ తీగ లాగే సన్నగా ఉంటా..

-టచ్ చేస్తే షాక్ సాలిడ్‌గా ఉంటుంది
-కెసిఆర్‌కు మరోమారు రేవంత్ హెచ్చరిక
-మెదక్ అభ్యర్థి నీలం నామినేషన్‌లో పాల్గొన్న సిఎం



**తరంగాలు-మెదక్,**
కరెంట్ వైర్ కూడా నా లాగా సన్నగా ఉంటది , దాన్నిటచ్ చేస్తే షాకే సాలిడ్ గా ఉంటుంది ' అంటూ ఊసరవెల్లి సినిమాలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగుల్ని రేవంత్ రెడ్డి.. రాజకీయ ప్రసంగాల్లో తనకు అన్వయించుకుని ..కేసీఆర్ హెచ్చరిస్తున్నారు. మెదక్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామనేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొని తర్వాత జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. కాంకాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని పిట్టలదొర కేసీఆర్ అంటుండు.. అదేమైనా నువు తాగే ఫుల్ బాటిలా అయిపోవడానికి. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. హైటెన్షన్ కరెంట్ వైర్.. బిడ్డా టచ్ చేసి చూడు.. చూస్తూ ఊరుకోవడానికి నేను జైపాల్ రెడ్డి, జానారెడ్డిని కాదు.. మా ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఉరికించి కొడతా జాగ్రత్త' అంటూ కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. కారు పని అయిపోయిందని కార్ఖానాకు పోయిందని.. ఇక బయటకు రాదన్నారు. వచ్చే పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పని అయిపోయిందని అన్నారు దేశంలో కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఆనాడు ఇక్కడి ప్రజలు మెదక్ గడ్డపై ఇందిరమ్మను గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు గుర్తుచేశారు. 1999 నుంచి 2024 వరకు 25 సంవత్సరాలు మెదక్ పార్లమెంట్ బీజేపీ, బీఆరెఎస్ చేతిలోనే ఉందన్నారు. ఆనాడు ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప.. బీజేపీ, బీఆరెఎస్ ఈ ప్రాంతానికి చేసిందేం లేదని విమర్శించారు. పదేళ్ల బీఆరెఎస్ పాలనలో మెదక్ ప్రజలకు ఒరిగిందేం లేదు అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. 'దుబ్బాకలో గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెస్తానన్న రఘునందన్ రావును అడుగుతున్నా.. మేమంతా బస్సులేసుకుని దుబ్బాక వస్తాం. నువ్వు తెచ్చిన నిధులేంటో.. చేసిన అభివృద్ధి ఏంటో చూపించు. పదేళు మోదీ ప్రధానిగా ఉన్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నారు. ఈ పదేళ్లలో వీళ్లు తెచ్చిన పరిశ్రమలు ఎన్ని? చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లిడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందించే ప్రజా పాలన కాంగ్రెస్ సొంతం అని తెలిపారు. రూ.22,500 కోట్లతో పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నాం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటున్నాం అని అన్నారు. తాము ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూస్తుంటే.. కడుపు మండిన మోదీ, కేసీఆర్ కాంగ్రెస్ ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ పేదవాడికి సంక్షేమ ఫలాలను అందించే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్ రైతుల భూములు గుంజుకున్న దుర్మార్గుడు బీఆరెస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అని ఫైర్ అయ్యారు.



## బుట్టబొమ్మ కొత్త ప్రేమాయణం..

మంగళూరు సోయగం పూజాహెగ్డే సరికొత్త ప్రేమాయణం ఇప్పుడు బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. హిందీ సీరియల్ నటుడు, బిగ్‌బాస్ సీజన్ 10 ఫేమ్ రోహన్ మెహ్రాతో ఈ అమ్మడు ప్రేమలో ఉందని ప్రచారం జరుగుతున్నది. గత కొంతకాలంగా పూజా హెగ్డే హాజరవుతున్న ప్రతి ప్రైవేట్ ఫంక్షన్స్‌లో రోహన్ మెహ్రా దర్శనమిస్తున్నాడు. ఇటీవల పూజాహెగ్డే తన కుటుంబ సభ్యులతో ఓ రెస్టారెంట్‌కు వెళ్లగా అక్కడ కూడా రోహన్ మెహ్రా కనిపించారు. పూజా ఫ్యామిలీ మెంబర్స్‌తో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చాడు. దీంతో ఈ భామ అతనితో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. వారిద్దరి బంధానికి కుటుంబ సభ్యుల ఆమోదం ఉందని అంటున్నారు. ఆ కారణంగానే పూజా హెగ్డే కుటుంబ సభ్యులతో కూడా రోహన్ మెహ్రా సన్నిహితంగా ఉంటున్నాడని చెబుతున్నారు. అయితే వారిద్దరిలో ఎవరో ఒకరు స్పందిస్తేనే కానీ ఈ కొత్త ప్రేమకథలోని నిజానిజాలేమిటో తెలుస్తాయని అభిమానులు అనుకుంటున్నారు. గత రెండేళ్లుగా తెలుగు సినిమాలకు దూరంగా ఉంటున్నది పూజాహెగ్డే. ప్రస్తుతం ఈ భామ హిందీలో 'దేవా' అనే చిత్రంలో నటిస్తున్నది.




## ఈ రోజు టీవీలోకి వస్తున్న టాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'సలార్'..

బాహుబలి తర్వాత 'సలార్'తో రెబల్‌స్టార్ ప్రభాస్ భారీ హిట్ అందుకున్నాడు. కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మరోసారి డార్లింగ్ స్టామినాను ఇండస్ట్రీకి చాటిచెప్పింది. బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.700 కోట్లకుపైగా వసూళ్లు సాధించింది. ప్రభాస్‌కు, ఆయన అభిమానులకు ఎన్నో తీపి జ్ఞాపకాలను అందించిన ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఓటీటీలోకి వచ్చిన ఈ చిత్రం టీవీలోకి ఎప్పుడు వస్తుందా అని టెలివిజన్ ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వారికి తీపి కబురు చెబుతూ టెలివిజన్ ప్రీమియర్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. స్టార్ మా లో ఈ రోజు సాయంత్రం 5.30 నుంచి సలార్ ప్రీమియర్ కానున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. దీంతో రెబల్‌స్టార్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ప్రథ్వీరాజ్ సుకుమారన్, జగపతిబాబు, శ్రుతిహాసన్, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్ కీలక పాత్రల్లో నటించారు. కాగా, ఈ సినిమాను రెండు భాగాలుగా రూపొందిస్తున్న విషయం తెలిసిందే. 'సలార్' సీక్వెల్ టైటిల్‌ను 'పార్ట్-1' చివర్లో రివీల్ చేశారు. మొదటి భాగాన్ని 'సలార్-పార్ట్-1 సీజ్‌ఫైర్' పేరుతో విడుదల చేయగా, రెండో భాగానికి 'సలార్-2 శౌర్యాంగపర్వం' అనే పేరును ఖరారు చేశారు.

## ఒక్క సినిమాతో.. క్యూట్ నెస్ బ్రాండ్ అంబాసిడర్.. యూత్ న్యూ క్రష్ 'అనంతిక'




తెలుగులో మ్యాడ్ చిత్రంలో 'అనంతిక సనీల్ కుమార్' నటించి అందరిని అలరించింది. తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది .తొలి సినిమాతోనే సూపర్ హిట్ అందుకున్న ఆ అమ్మడు.. సినీ పరిశ్రమలోకి వచ్చిన నవతరం హీరోయిన్.ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు కానీ ఆమె ఫాలోయింగ్ ఏమాత్రం తగ్గలేదనే చెప్పాలి.అంతకు ముందు తెలుగులో 2022లో విడుదలైన రాజమండ్రి రోజ్ మిల్క్ సినిమాలో కనిపించింది. అయితే ఈ సినిమాతో ఆమెకు అంతగా గుర్తింపు రాలేదు.కానీ ఇటీవల సూపర్ హిట్ అయిన మ్యాడ్ మూవీతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మధ్య సోషల్ మీడియా లో మాత్రం స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది.తాగాజా ఈ ముద్దుగుమ్మ ఫొటోస్ చూసి ఇప్పుడు ఈ అమ్మాయిని తమ లేటెస్ట్ క్రష్ అని చెప్తున్నారు.. తెలుగు కుర్రాళ్లు.ఇక సోషల్ మీడియాలో ఈమెకు ఫాలోయింగ్ బాగానే సంపాదించుకుంది అనే చెప్పాలి. నిత్యం ఫొటోస్ తో అట్రాక్ట్ చేస్తుంది.ఈమెకు యూత్ లో విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. అనంతిక సనీల్ కుమార్ 2000లో జన్మించింది. విక్రమ్ ప్రభు తెరకెక్కించిన రైడ్ చిత్రంలో కనిపించింది.

## రష్మికకు కలిసొచ్చిన సాయి పల్లవి సినిమా..



ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ హీరోయిన్?గా ఫుల్ ఫాంలో దూసుకుపోతుంది హీరోయిన్ రష్మిక మందన్నా. పుష్ప సినిమాతో ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. దీంతో అటు బాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస ఆఫర్స్ అందుకుంటూ నార్త్ అడియన్స్?ను ఆకట్టుకుంటుంది. ఇటీవలే యానిమల్ మూవీతో మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ప్రస్తుతం పుష్ప 2, గర్ల్ ఫ్రెండ్, రెయిన్ బో చిత్రాలతో బిజీగా గడుపుతుంది. ఇదిలా ఉంటే.. న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి చేయాల్సిన ఓ సినిమాతో రష్మిక హిట్ అందుకుంది. ఆ సినిమాతోనే కథానాయికగా వెండితెరపై పరిచయమై ఇప్పుడు అగ్రకథానాయికగా గుర్తింపు తెచ్చుకుంది. ఇంతకీ ఏంటా మూవీ అనుకుంటున్నారా ?.. అదే కిరిక్ పార్టీ. నిజానికి ఈ సినిమాకు ముందుగా అనుకున్నది సాయి పల్లవిని. కిరిక్ పార్టీ సినిమాతో రష్మిక మందన్న స్టార్ అయిపోయింది. మొదటి సినిమాతోనే హిట్ కొట్టి వరుసగా హిట్లు అందుకుంటుంది. డివైన్ స్టార్ రిషబ్ శెట్టి దర్శకత్వం వహించిన కిరిక్ పార్టీ చిత్రం 2016లో విడుదలైంది. రక్షిత్ శెట్టి, పుష్కర్ మల్లికార్జునయ్య, జిఎస్ గుప్తా కలిసి దాదాపు రూ. 4 కోట్ల బడ్జెట్ తో ఈసినిమాను నిర్మించారు. ఇందులో రక్షిత్ శెట్టి, రష్మిక మందన్న, సంయుక్త హెగ్డే, ప్రమోద్ శెట్టి ప్రధాన పాత్రలు పోషించారు. కొత్త హీరోయిన్ తో చేసిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. అయితే ఈ సినిమాలో హీరోయిన్ గా రష్మిక ఫస్ట్ ఛాయిస్ కాదు. ఆమె కంటే ముందుగా ఈ మూవీలో కథానాయికగా సాయి పల్లవిని తీసుకోవాలనుకున్నారు. ఈ విషయాన్ని గతంలో రక్షిత్ శెట్టి ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. కానీ సాయి పల్లవి కాకుండా కిరిక్ పార్టీలో రష్మిక కథానాయికగా ఎంపికైందని అన్నాడు. ఈ మూవీలో రష్మిక, రక్షిత్ కెమిస్ట్రీకి అభిమానులు ఫిదా అయ్యారు. ఈ సినిమా హిట్ అయిన తర్వాత రష్మికకు చాలా ఆఫర్లు వచ్చాయి. ఆ తర్వాత ఛలో సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి గీతా గోవిందం మూవీతో సూపర్ హిట్ అందుకుంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది




## విక్రమార్కుడు సీక్వెల్‌కు రంగం సిద్ధం

తెలుగులో 'విక్రమార్కుడు 2', హిందీలో 'రౌడీ రాథోడ్ 2' సినిమాల కోసం కథ సిద్ధమైంది. ఆర్టిస్టల ఎంపిక పూర్తి కాగానే సినిమాకు సంబంధించి అప్‌డేట్ వస్తుంది' అని అన్నారు నిర్మాత కె.కె.రాధా మోహన్ అన్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై వరుసగా సినిమాలు నిర్మిస్తున్న ఆయన హిందీలో చేసిన తొలి చిత్రం 'రుస్లాన్'. ఆయుష్‌శర్మ కథానాయకుడు. సుశ్రీ మిశ్రా కథానాయిక. జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. కరణ్.బి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకొస్తోందీ సినిమా. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రచయిత విజయేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఈ సినిమా టీజర్‌ని చాలాసార్లు చూశా. చూసిన ప్రతిసారీ కొత్త కోణం కనిపిస్తోంది. సల్మాన్‌ఖాన్‌తో సినిమా జరుగుతున్నప్పుడు సెట్లో ఆయుష్‌ని చూశా. దర్శకత్వ శాఖలో పనిచే?సవారు. అప్పుడే ఓ హీరోలా కనిపించాడు. ఇందులో బాగా నటించాడు. రాధా మోహన్ తపన ఉన్న నిర్మాత. ఈ సినిమాని అద్భుతంగా నిర్మించారు. జగపతిబాబు ఇందులో కనిపించిన విధానం మరింత ప్రత్యేకం' అన్నారు. నిర్మాత కె.కె.రాధామోహన మాట్లాడుతూ 'భావోద్వేగాలు, యాక్షన్, చక్కని సంభాషణలు, అందమైన విజువల్స్ గొప్ప అనుభూతిని పంచేలా చిత్రాన్ని తీశాం. హిందీలో నా రెండో చిత్రం కోసం రచయిత విజయేంద్రప్రసాద్ కథ సిద్ధం చేశారు. అది తెలుగులో 'విక్రమార్కుడు2'గా, హిందీలో 'రౌడీరాథోడ్2'గా తెరకెక్కుతుంది. ఆయన సల్మాన్ ఖాన్ కోసం 'బజరంగి భాయ్‌జాన్2' కథని కూడా సిద్ధం చేసి, సల్మాన్‌ఖాన్‌కి వినిపించేందుకు సిద్ధంగా ఉన్నారు' అని అన్నారు.-

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**